Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

సోమవారం 24/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## శ్రీశైలం ప్రాజెక్టు కి కొనసాగుతున్న వరద ప్రవాహం



**టీ మీడియా,ఆగస్ట్23, అమరావతి :**
నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల నుంచి శ్రీశైలానికి 44,888 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను 875.90 అడుగులకు నీరు వచ్చి చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను 167.87 టీఎంసీల నీరు నిల్వ ఉంది.విద్యుదుత్పత్తి ద్వారా 35,315 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 3,050 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల వరద ప్రవాహం , పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది.

# రాజకీయ కోణంలోనే అనుమతి ఇవ్వలేదు

**⏭ సీఎం రేవంత్ రెడ్డి**

**టీ మీడియా,ఆగస్ట్23, ఢిల్లీ బ్యూరో:**
రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్?రెడ్డి ఆరోపించారు. కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని చెప్పారు. లండన్‌లో తాము చేపట్టిన పర్యటన అత్యంత విజయవంతమైందన్నారు. అక్కడ నిర్వహించిన అన్ని అధికారిక సమావేశాలు, షెడ్యూల్ చేసిన కార్యక్రమాలు పూర్తయ్యాయని రేవంత్?రెడ్డి సోషల్?మీడియాలో పోస్ట్? చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన అంశంలో ఊహించని పరిణామం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం లండన్ పర్యటన ముగించుకొని, ముఖ్యమంత్రి అక్కడి నుంచి నేరుగా అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ ఆయన పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించింది. విదేశాంగ శాఖ నిర్ణయంతో పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకున్న ముఖ్యమంత్రి, అమెరికా వెళ్లకుండానే లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతున్నారు. ఈ మేరకు లండన్ నుంచే సీఎం రేవంత్ ఒక ప్రకటనను విడుదల చేశారు.

ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం గత మూడు రోజులుగా లండన్‌లో తమకు లభించిన అపూర్వ మద్దతుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని సీఎం తన ట్వీట్?లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ప్రవర్తిస్తోందని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను ఇలా అడ్డుకోవడం దారుణమంటూ తనకు మద్దతుగా నిలిచారన్నారు. తనకు కొండంత అండగా నిలిచిన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలపై మాట్లాడతా**

అంతేకాకుండా, ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు, తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచిన వివిధ రాజకీయ పార్టీల నేతలకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బోస్టన్ పర్యటన రద్దు కావడంతో కొన్ని గంటల్లోనే లండన్ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకోనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భాగ్యనగరానికి చేరుకున్న వెంటనే విదేశాంగ శాఖ నిర్ణయం, దానికి వెనుక ఉన్న రాజకీయం, పర్యటన వివరాలకు సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి సమాచారం వెల్లడిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు.

# యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణ ప్రమాదకరం

**⏭ ప్రతిపాదించిన రక్షణ శాఖ మాజీ మంత్రి ఫెదోరోవ్**

**⏭ దేశాన్నే విచ్ఛినం చేస్తుంది: జెలెన్‌స్కీ**



**టీ మీడియా,ఆగస్ట్23, ఢిల్లీ బ్యూరో :**
రష్యాతో యుద్ధం కొనసాగుతున్న తరుణంలో దేశంలో ఎన్నికలు నిర్వహించడం అత్యంత ప్రమాదకరం అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మార్షల్ లా (సైనిక చట్టం) అమల్లో ఉన్నందున ఎన్నికల్ని నిలిపివేసినట్లు గుర్తుచేసిన ఆయన, ఈ క్లిష్ట సమయంలో ఓటింగ్ నిర్వహిస్తే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల ఆయన పదవి నుంచి తొలగించిన రక్షణ శాఖ మాజీ మంత్రి మైఖైలో ఫెదోరోవ్ దేశంలో ఎన్నికలు జరపాలంటూ అనూహ్యంగా ప్రతిపాదించిన నేపథ్యంలో జెలెన్‌స్కీ దీనిపై స్పందించారు. శనివారం ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాల్ని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే దేశంలో రాజకీయ విభజనలు మరింత పెరిగి, ఉక్రెయిన్‌ను మరింత బలహీనపరుస్తాయని అన్నారు. యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణతో దేశమే విడిపోయే ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆగస్ట్ 22న జర్నలిస్టులతో దాదాపు 2 గంటల పాటు నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

యుద్ధం సమయంలో దేశంలో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌కు ప్రజల్లో కూడా పెద్దగా మద్దతు లేదని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. తాత్కాలికంగా ఎన్నికలు నిలిపివేస్తూ జెలెన్‌స్కీ తీసుకున్న నిర్ణయానికే ఓటేస్తున్నారు. ఒక సర్వే ప్రకారం కేవలం 15 శాతం మంది ప్రజలు మాత్రమే యుద్ధం ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారు. అందుకే ఈ సమయంలో ఎన్నికల దిశగా అడుగులు వేయడం అంటే దేశాన్ని నాశనం చేసుకోవడమే అని జెలెన్‌స్కీ హెచ్చరించారు.

**ఫెదోరోవ్ తప్పుడు మార్గంలో వెళ్తున్నారు–జెలెన్‌స్కీ**

ఇక గత నెలలో రక్షణ మంత్రి పదవి నుంచి ఫెదోరోవ్‌ను తొలగించిన తర్వాత దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ వివాదంపై జెలెన్‌స్కీ తొలిసారిగా బహిరంగంగా మాట్లాడారు. ఆయను ఎందుకు, ఏ పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి తొలగించాల్సి వచ్చిందో వివరించారు. ఉక్రెయిన్ సైన్యాన్ని ఆధునీకరించడంలో, డ్రోన్ పోరాటాల్ని పెంచడంలో ఫెదోరోవ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, ఆయన మిలిటరీ కమాండ్‌తో విభేదించారని తెలిపారు. ఫెదోరోవ్ ప్రభుత్వం నుంచి బయటకు వెళ్లిన తర్వాత చేపట్టిన భారీ నిరసనలు, ఎన్నికల పిలుపులు తప్పుడు మార్గంలో వెళ్తున్నాయని విమర్శించారు. ఆయనకు స్పష్టమైన (మిగతా 5లో)

## భవనం కూలిపోవడంపై మాదాపూర్ టీపీబీఓ సస్పెన్షన్


New, therefore, in exercise of the powers conferred by sub-rule (1) of Rule 8 of Telangana Civil Services (CC&A) Rules, 1991 the undersigned hereby place the said Sri.U.Santosh Kumar, TPBO, Circle 50, Madhapur, CMC under suspension with immediate effect and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period this order remains in force, the headquarters of Sri.U.Santosh Kumar, TPBO, Circle 50, Madhapur, CMC shall be within local jurisdiction and the said Sri.U.Santosh Kumar, TPBO, Circle 50, Madhapur, CMC shall not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

The individual shall be paid subsistence allowance during his period of suspension as admissible under provisions of Fundamental Rules.

(This has the approval of Commissioner, CMC)

for COMMISSIONER, CMC

To
Sri.U.Santosh Kumar, TPBO, Circle 50, Madhapur, CMC



**టి మీడియా, ఆగస్ట్ 23, శేరిలింగంపల్లి:**
గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో శనివారం మధ్యాహ్నం కూలిపోయిన ఏడంతస్తుల అక్రమ భవనం ఘటనలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసి) కమిషనర్ జి. శ్రీజన మాదాపూర్ సర్కిల్–50 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ యు. సంతోష్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేశారు.ఆ భవనం కేవలం 48 నుంచి 60 గజాల చిన్న స్థలంలో, నాలా పక్కన అనుమతులు లేకుండా నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఆరు అంతస్తులు, పెంట్‌హౌస్ ఉన్న ఈ నిర్మాణం శనివారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంటకు అకస్మాత్తుగా కూలిపోయింది. శిథిలాల కింద నుంచి మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు టైల్స్ కార్మికులు మహతాబ్, ఉమేష్ మృతదేహాలు వెలికి తీశారు. పక్కనున్న అపార్ట్‌మెంట్‌లకు కూడా నష్టం జరిగింది. కొందరికి గాయాలు అయ్యాయి.భవనం యజమానులు ఫర్వీన్ సిద్ధిక్, మహ్మద్ సాజిద్. సాజిద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు అతని కోసం గాలింపు చేస్తున్నారు.రైదుర్గం పోలీస్ స్టేషన్‌లో అతనిపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదైంది.సీఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం జూన్ 17ననే ఈ అక్రమ నిర్మాణంపై నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేసినా పనులు ఆగలేదు. టీపీబీఓ సంతోష్ కుమార్ అక్రమ నిర్మాణాన్ని ఆపకపోవడం వల్ల ప్రాణనష్టం జరిగిందని, ప్రజా భద్రతకు ముప్పు వచ్చిందని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విచారణ పూర్తయ్యే వరకు ఆయన సస్పెన్షన్‌లోనే ఉంటారు.హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ సంఘటన స్థలాన్ని సందర్శించి,అంజయ్యనగర్‌లో ఇలాంటి చిన్న ప్లాట్లపై ఎత్తైన అక్రమ భవనాలు ఉన్నాయని పేర్కొన్నారు. సీఎంసితో కలిసి సర్వే నిర్వహించి ప్రమాదకర నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.స్థానికులు ఇంతకు ముందే అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు అవసరమని మరోసారి నిరూపించింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**⏭ ఉత్తరాంధ్రకు వర్ష సూచన**

**టి మీడియా, ఆగస్ట్ 23, అమరావతి బ్యూరో :**
బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. అటు వర్షాల కోసం మార్కాపురం జిల్లాలో స్థానికులు వినూత్న పూజలు నిర్వహించారు.ఉత్తరాంధ్రపై అల్పపీడన ప్రభావం : బంగాల్ – బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తాజా బులెటిన్‌లో తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణం చల్లబడనుంది. ఆకాశం మేఘావృతమై పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వానలు పడతాయని అధికారులు అంచనా వేశారు. అలాగే శ్రీకాకుళం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.యంత్రాంగానికి మంత్రి ఆదేశాలు : వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి వంగలపూడి అనిత అధికారులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలో వర్షాలు పడుతున్నందున జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తీరప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాలన్నారు.

ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.

వర్షాల కోసం 101 బిందెలతో జలాభిషేకం : ఒకవైపు అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వానలు సమృద్ధిగా పడాలని రైతులు, ప్రజలు వినూత్న పూజలు చేస్తున్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం పిల్లికుంట తండాలో గ్రామస్థులు ప్రత్యేక భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ స్థానిక పోలేరమ్మ, గంగమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు పోసి జలాభిషేకం చేశారు. ముఖ్యంగా గంగమ్మ తల్లికి 101 బిందెల నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాన దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. పాడిపంటలు వృద్ధి చెంది, ప్రతి ఒక్కరూ సిరిసంపదలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామస్థులు మొక్కుకున్నారు.

# రాత్రికి రాత్రే మాయం



● **సీజ్ చేసిన ఇసుకను ఎత్తుకెళ్లిన కేటుగాళ్లు**

**టి మీడియా, ఆగస్ట్ 23,మహబూబ్ నగర్:**
సీజ్ చేసిన ఇసుక డంప్‌నే సాండ్ మాఫియా మాయం చేసిన ఘటన మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వేలానికి ముందు రోజే ఇసుకను తరలించడంతో ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 19న దుందుభి వాగు సమీపంలోని పట్టా భూమిలో అక్రమంగా డంప్ చేసిన 15,829 క్యూబిక్ మీటర్ల ఇసుకను అధికారులు సీజ్ చేశారు. అయితే సీజ్ చేసిన ఇసుకను జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ఆదేశాలతో వేలం వేయాలని ప్రయత్నాలు చేశారు. ఈ నెల 20న వేలం వేయాలని నిర్ణయించారు.అయితే వేలం నిర్వహించడానికి ముందు రాత్రికి రాత్రే డంప్‌లోని కొంత ఇసుకను తరలించగా.. మిగతాది ఆనవాళ్లు లేకుండా చేశారు. మిగిలిన ఇసుక డంప్‌ను చదును చేసి, దానిపై మట్టిని కప్పి ఆనవాళ్లు లేకుండా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో భూ యజమానులు చంద్రశేఖర్, బాలకృష్ణారెడ్డి పేర్లు అధికారులు ప్రస్తావిస్తున్నారు.ఇసుక మాయంపై భూగర్భ శాఖలకు చెందిన అధికారులు సర్వే నంబర్ 96లో జప్తు చేసిన ఇసుక నిల్వ ఉన్న ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ అంశంపై అధికారులు పంచనామా నిర్వహించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇసుక తవ్వకాల నిబంధనలు--2015 ప్రకారం సంబంధిత పట్టాదారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంబంధిత వ్యక్తుల నుంచి వివరణలు స్వీకరించిన అనంతరం, నిబంధనల ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# మెకానిక్ టు అక్రమ భవనాల బిల్డర్



● **భవనం కూలిన ఘటనలో సాజిద్ ఖాన్ అరెస్ట్**

**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్:**
గచ్చిబౌలి పరిధిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భారీ భవనం కుప్పకూలిన దుర్ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై అధికార యంత్రాంగం వేగంగా స్పందించి కఠిన చర్యలు ప్రారంభించింది. విధుల్లో నిర్లక్ష్యం వహించి, నిబంధనలకు విరుద్ధంగా సాగిన అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోనందుకు మాదాపూర్ టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌కుమార్‌ను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఘటనకు బాధ్యుడైన బిల్డర్ సాజిద్ ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినందుకు అతనిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. చిన్న మెకానిక్‌గా జీవితం మొదలుపెట్టిన అతడు.. సైబరాబాద్ ఏరియాలో భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మించినట్లు ఉన్నాతాధికారులు గుర్తించారు. అతడికి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అతడి అక్రమాలపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది.మరోవైపు సంఘటనా స్థలంలో రెస్క్యూ సిబ్బంది యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. భారీ యంత్రాలతో శిథిలాలను తొలగిస్తూ వాటి కింద ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఏడంతస్తుల భవనం కుప్పకూలడంతో పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్ తీవ్రంగా దెబ్బతింది. ఆ నిర్మాణం కూడా ప్రమాదకరంగా మారడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించేందుకు హైడ్రా రంగంలోకి దిగింది. దెబ్బతిన్న ఆ అపార్ట్‌మెంట్‌ను సైతం పూర్తిగా కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. అందులోని ఉన్నవారిని ఇప్పటికే ఖాళీ చేయించారు. స్థానికులను అప్రమత్తం చేసి పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.కాగా అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నింటినీ కూల్చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఎవరినీ ఉపేక్షించేది లేదని.. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి..

# ఒకే వేదిక పై రెండు వందల మంది కళాకారులు

⏭ **జానపద పురస్కారాల ప్రదానం**

**టి మీడియా, ఆగస్ట్ 23, కోల్ సిటీ :**
వివిధ రంగాలలో ప్రఖ్యాతులైన సుమారు 200 మంది కళాకారులు ఒకే వేదికపైకి వచ్చి తమ ప్రదర్శనలతో సందడి చేశారు. సంస్కృతి, సృజనాత్మకతకు అద్దం పడుతూ నైపుణ్యతను ప్రదర్శించారు. జానపద, శాస్త్రీయ ఆట.. పాటలతో కళాభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ప్రపంచ జానపద కళల దినోత్సవం పురస్కరించుకొని కృషి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో గల శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో కళోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, కోలిండియా విజేత కాసిపాక రాజమౌళి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సుమారు 200 మంది కళాకారులు ఒకే వేదికపై జానపద పాటలు, శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించి అబ్బురపరిచారు.సంస్థ ప్రధాన కార్యదర్శి, కోలిండియా కళాకారుడు సింగరేణి కార్మికుడు కనకం రమణయ్య ప్రాచీన జానపదాలకు జీవం పోస్తూ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. రాజమౌళి మాట్లాడుతూ పెద్దల నుంచి




వారసత్వంగా కళలను పునికి పుచ్చుకొని కోల్ బెల్ట్ ప్రాంతంను కళలకు, కళాకారులకు పుట్టినిల్లుగా నిలుపుతున్న కళాకారుల కోసం స్థానికంగా ఆడిటోరియం నిర్మాణంకు పాలకులు కృషి చేయాలని కోరారు. నిట్టూరి రాజారత్నం జానపద కళలను బతికించే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించారని గుర్తు చేశారు. ఇలాంటి సమ్మేళనాలు మన సంప్రదాయాలను సజీవంగా ఉంచుతాయని పేర్కొన్నారు.ప్రముఖ కళాకారులు గుమ్మడి ఉజ్వల, ఆరెల్లి లక్ష్మీకళ, కనకం శంకర్, సమ్మయ్య, బానయ్య, రాజనర్సు, శ్రీనివాస్, వంశీ, సందీప్, జనగామ రాజనర్సు, దేవయ్య తదితరులను జానపద పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకట్రాజం, అట్ల జగ్గయ్య, జనగామ శ్రీనివాస్, రాజేశ్వరరావు, సిరిపురం శ్రీనివాస్, బీరుక లక్ష్మణ్, సోగాల వెంకటి, మాదరి శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, నరేశ్, రాజన్న, గాజుల రమేష్, వేముల అశోక్, సర్వేశ్, ధర్మేందర్, ప్రశాంత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రత్యేక రాఖీ పోస్ట్ ఎన్వలప్’ అందుబాటులోకి




● **తపాలాశాఖ మరో సదుపాయం**

**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్ బ్యూరో :**
రాఖీ పండుగ సందర్భంగా తపాలాశాఖ ఓ ప్రత్యేకమైన సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. దూరంగా ఉంటున్న అన్నదమ్ములకు రాఖీ పంపాలనుకునే అక్కాచెల్లెళ్ల కోసం ప్రత్యేక రాఖీ పోస్ట్ ఎన్వలప్‌లను ప్రవేశపెట్టింది. తెలంగాణ పోస్టల్? సర్కిల్? ద్వారా రాఖీని సురక్షితంగా పంపేందుకు ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. నగరంలో ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో వీటిని రూ. 15కు కొనుగోలు చేయవచ్చని హైదరాబాద్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.సత్యనారాయణ తెలిపారు.
రవాణా సమయంలో దెబ్బతినే అవకాశం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన రాఖీలు మాములు కవరులో ప్యాక్? చేస్తే అవి రవాణా సమయంలో దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాఖీలను ప్రత్యేకంగా రూపొందించిన కవర్లలో పంపే వెసులుబాటును పోస్ట్? ఆఫీస్? కల్పిస్తోంది. తెచ్చిన రాఖీని ఆ కవరులో ప్యాక్? చేసి దానిపై చిరునామా, పిన్?కోడ్? వంటి వివరాలు స్పష్టంగా రాయాలి. ఆ తర్వాత వాటిని పోస్టాఫీసులో బుక్? చేసుకోవచ్చని తెలిపారు.
రాఖీ మెయిల్?తో మరో ప్రయోజనం ప్రత్యేక రాఖీ పోస్ట్ ఎన్వలప్‌తో పాటు రాఖీ మెయిల్? పేరుతో తపాలాశాఖ మరో ప్రయోజనాన్ని అందిస్తోంది. మనం అందించే కవరుపై రాఖీ మెయిల్ అని రాసి స్పీడ్‌పోస్ట్ ద్వారా రాఖీ పంపితే పోస్టేజీపై 10 శాతం ప్రత్యేక రాయితీ కూడా లభిస్తుంది. అయితే ఈ సదుపాయం కేవలం రిటైల్ కౌంటర్ బుకింగ్స్‌కు మాత్రమే వర్తిస్తుంది. విదేశాల్లో ఉంటున్న వారికి కూడా రాఖీ పంపించేందుకు తపాలాశాఖ సదుపాయం కల్పిస్తోంది. దేశాన్ని బట్టి ఛార్జీలు మారుతుంటాయని తెలిపింది. ఆన్‌లైన్ ట్రాకింగ్ సదుపాయం కూడా ఉంటుంది.
బుక్? చేసుకోవాల్సిందే ఇక్కడే సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్? జీపీవో, వికారాబాద్ ప్రధాన కార్యాలయం, తిరుమలగిరి, సైనిక్‌పురి, మనోవికాస్‌నగర్, నిజాంపేట్, మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, ఈసీఐఎల్ ఎస్‌వో, జేజేనగర్ ఎస్‌వో, బోయిన్‌పల్లి ఎస్‌వో, అల్వాల్ ఎస్‌వో, సుచిత్ర ఎస్‌వో, బొల్లారం ఎస్‌వో, నిసా హకీంపేట్ ఎస్‌వో, ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయం, సైబరాబాద్ ఎస్‌వో, హైదర్‌షాకోట్ ఎస్‌వో, బంజారాహిల్స్ ఎస్‌వో, హుమాయూనగర్ ఎస్‌వో, కొత్తగూడ ఎస్‌వో, చార్మినార్ ప్రధాన కార్యాలయం, బేగంబజార్ ఎస్‌వో, ఉప్పల్ ప్రధాన కార్యాలయం, మెదక్ ప్రధాన కార్యాలయం, సిద్దిపేట, సంగారెడ్డి ప్రధాన కార్యాలయంలో బుక్? చేసుకోవచ్చు. ఈ కౌంటర్‌లు ఈ నెల 28 వరకు అందుబాటులో ఉంటాయి.

# కొనుగోలు చేయాలంటే దడ, తినాలంటే గడబిడ

⏭ **కల్తీ మహమ్మారితో బెంబట్టలెత్తిపోతున్న సామాన్యుడు**

**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్ బ్యూరో :**
టీ పౌడర్‌లో కొబ్బరిపీచు, రంపపు పొట్టు, మసాలా దినుసుల్లో వస్త్రాలకు వాడే రంగులు, నెయ్యిలో మిల్క్?క్రీం, గంజి, బొంబాయి రవ్వ, పాల ఉత్పత్తుల్లో ప్రమాదకరమైన రసాయనాలు, ఇవీ ఇటీవల హెచ్?ఫాస్ట్? తనిఖీల్లో బయటపడిన రహస్యాలు. టన్నుల కొద్దీ నిల్వ ఉంచిన మాసం, నాసిరకమైన మసాలా దినుసులు, రసాయనాలతో తయారైన పన్నీర్, ఐస్‌క్రీమ్ స్వాధీనం చేసుకున్నారు.ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నిషేధిత పదార్థాలు వీటిలో వాడుతున్నట్టు ల్యాబ్ టెస్టుల్లో బయటపడుతున్నాయి. ఇటీవల సీజ్? చేసిన 36 వేల కేజీల కల్తీనెయ్యిలో పాలు, వెన్న ఉన్న ఆనవాళ్లే కనిపించపోవడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. కల్తీపై రోజూ సుమారు హెచ్-ఫాస్ట్‌కు హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 30కి పైగా ఫిర్యాదులు వస్తున్నాయని టాస్క్‌ఫోర్స్/హెచ్‌ఫాస్ట్ డీసీపీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు. కల్తీ పదార్థాలపై ఫిర్యాదులకు డయల్ 112, హెచ్-ఫాస్ట్ 87126 61212 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.డబ్బు కోసం ఇంత బరితెగింపా : ఏటా పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినంత పాలు, పెరుగు, నెయ్యి తదితర పాల ఉత్పత్తులు సరిపోవడం లేదు. డిమాండ్?కు అనుగుణంగా నిత్యావసర వస్తువులు అందుబాటులో లేకపోవడంతో,



కొందరు వ్యాపారులు దీన్నే అవకాశంగా చేసుకుని సోంపు నుంచి పాల వరకు, అల్లం వెల్లుల్లి పేస్ట్? నుంచి నిత్యావసర వస్తువుల వరకు కల్తీ చేస్తున్నారు. కిచెన్?లోనూ, హోటల్స్?లో ఉపయోగించే మసాలా దినుసుల్లో 60 శాతానికి పైగా కల్తీవేనంటూ తాజాగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఆహార ప్రియులు బారులు తీరే కొన్ని హోటళ్లలో ఎలుకలు, బొద్దింకలు, బల్లులు, వంటగదుల్లో కనిపించాయని ఒక ఇన్‌స్పెక్టర్ వివరించారు. మరుగుదొడ్ల పక్కనే వంట గదులు ఏర్పాటు చేశారని, కొన్ని హోటళ్లలో 1-2 నెలలపాటు నిల్వ ఉంచిన చికెన్, మటన్?తో బిర్యానీ తయారు చేస్తున్నారని పోలీసు అధికారి ఆందోళన వెలిబుచ్చారు.
కొంతమంది వ్యాపారులు నాసిరకమైన, కల్తీ వస్తువులను అమ్మి 50 శాతం నుంచి 150% లాభాలు ఆర్జిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు హెచ్-ఫాస్ట్ విభాగం నగరవ్యాప్తంగా 230 టన్నులకు పైగా కల్తీ సరుకులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఎక్కువ శాతం పాల ఉత్పత్తులే కావడం విశేషం. నగరంలోని కల్తీ మాఫియాతో సంబంధాలున్న అంతరాష్ట్ర గ్యాంగ్?ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఏది కొనాలన్నా వణికిపోతున్న ప్రజలు : భాగ్యనగరంలో మార్కెట్‌ను ముంచెత్తుతున్న కల్తీ మహమ్మారి సామాన్యుడిని బెంబేలెత్తిస్తోంది. ఏది కొనాలన్నా, ఆహారంలో తీసుకోవాలన్నా ప్రజలు వణికిపోతున్నారు. క్వాలిటీ లేని సరుకులు, నాసిరకం ఉత్పత్తులు పోపులడబ్బాకు పాకిన ప్రమాదం అందరినీ కలవరపాటుకు గురిచేస్తోంది. ఇటీవల వాంతులు, విరోచనాలు తదితర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని, కారణాలు విశ్లేషిస్తే బయటి చిరుతిండ్లే కారణమని గుర్తించినట్లు నగరానికి చెందిన ఓ డాక్టర్ వివరించారు. అకస్మాత్తుగా కడుపునొప్పితో హాస్పిటల్?కు వచ్చిన ఒక వ్యక్తిని ప్రశ్నిస్తే బయట పానీపూరీ తిన్న తర్వాతే అనారోగ్య సమస్య ఎదురైందని చెప్పాడని, దాన్నుంచి బయటపడేందుకు వారం రోజుల పాటు హాస్పిటల్?లో ఉండాల్సి వచ్చిందని డాక్టర్ తన అనుభవాన్ని పంచుకున్నారు. ఏ సందర్భమైనా పార్టీ(దావత్) అంటూ హోటళ్లకు వెళ్లే మిత్రబృందాలు వెనుకడుగు వేస్తున్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు.

# విశాఖలో ఘనంగా ‘బ్రిక్స్’ సైకిల్ ర్యాలీ

⏭ **పాల్గొన్న వివిధ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు**

**టి మీడియా, ఆగస్ట్ 23, విశాఖపట్నం :**
విశాఖపట్నం బీచ్ రోడ్‌లో బ్రిక్స్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రులు, ప్రతినిధులు, ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కి క్రీడాకారులను, యువతను ఉత్సాహపరిచారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలికి**

ఈ సందర్భంగా బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా దేశాలతో పాటు పలు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల నుంచి విచ్చేసిన క్రీడా ప్రతినిధులు, యువజన మంత్రులు పెద్ద ఎత్తున పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, బ్రిక్స్ దేశాల మధ్య సాంకేతికత, క్రీడలు, నైపుణ్యాల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కాలుష్య నివారణకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి సైకిల్ ఉత్తమ మార్గమని తెలిపారు. విశాఖ నగరంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు వచ్చే కొన్ని నెలల్లో మరిన్ని ప్రత్యేక సైకిల్ ట్రాక్‌లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, జీవీఎంసీ కార్యాలయంలో ప్రతి సోమవారం సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, అధికారులు సైతం దీన్ని విధిగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.
యువజన, క్రీడల మంత్రుల సమావేశాల సందర్భంగా శనివారం విశాఖలో సాంస్కృతిక కార్యక్రమాలు, అధికారిక విందు నిర్వహించారు. ఇందులో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. క్రీడల ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజియోథెరపిస్టులు, ఈవెంట్ మేనేజర్లు, పారిశ్రామికవేత్తలకు ఎన్నో అవకాశాలు లభిస్తాయని సీఎం చెప్పారు.

## మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా మేడి శంకర్



**టి మీడియా, ఆగస్ట్ 23, కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ మత్స్యశాఖ సహకార సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా మేడి శంకర్, ఉపాధ్యక్షుడిగా ఈర్ల మల్లయ్య, కార్యదర్శిగా నూనే అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఈర్ల వెంకటేశ్, కారుపాకల శంకర్, కొలిపాక సదయ్య, దామ రాజేశం, పుట్ట మొగిళి, రానవేన రవీందర్ ఏకగ్రీవమయ్యారు. నూతన కార్యవర్గాన్ని సర్పంచ్ రేకుల జ్యోతి రఘు అభినందించి శాలువాలతో సత్కరించారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని కార్యవర్గం పేర్కొంది.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కొర్ని రాంబాబు



**టిమీడియా, ఆగస్టు 23,కురవి:** ఎమ్మార్పీఎస్ కురవి మండల ఇంచార్జ్ ధూడపంగా శ్రీనివాస్ అధ్యక్షతన. జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్.. జన్ను దినేష్ మాదిగ . కో ఇన్చార్జిగా. ఏకు శంకర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై .. కొరవి మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా కొర్ని రాంబాబు మాదిగను . మరియు ఉపాధ్యక్షుడిగా భాషిపంగు యుగంధర్ మాదిగను. అధికార ప్రతినిధిగా కాంపల్లి సుధాకర్.. ప్రధాన కార్యదర్శిగా తోట మహేష్ మాదిగ . గారిని .. యమ్. యస్. పి మండల అధ్యక్షుడుగా చిర్ర సంజీవ మాదిగ ... అధికార ప్రతినిధిగా వెంపటి ఈశ్వర్ మాదిగ . ఎమ్మార్పీఎస్ కురవి గ్రామ అధ్యక్షులుగా ఇరుగు రాకేష్ మాదిగ .. అధికార ప్రతినిధిగా పాల్వాయి దిలీప్ మాదిగ .. ఉపాధ్యక్షులుగా దైద నాగరాజు మాదిగ ప్రధాన కార్యదర్శిగా రాజకుమార్ మాదిగ . సహాయ కార్యదర్శిగా మేడి ప్రవీణ్ మాదిగ .. నియమించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.. మేడి ప్రశాంత్ మాదిగ.. ఎం ఎస్ పి జిల్లా నాయకుడు.. మిరియాల శ్రీనివాస్ మాదిగ... ఎంఎస్పి జిల్లా నాయకులు కందిపాటి బిక్షపతి మాదిగ... తదితరులు పాల్గొన్నారు

## బెల్లం మురళికి సన్మానం



**టీ మీడియా, ఆగస్టు 23 ,కూసుమంచి:** ఇటీవల భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన బెల్లం మురళి నీ, ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నున్న రవికుమార్ , గుండా ఉపేందర్ రెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డిమాట్లాడుతూ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన బెల్లం మురళి స్వయానరైతు అయినందున, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం బాధ్యతాయుతంగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో కిసాన్ మోర్చా బాధ్యతలని అప్పగించిన అధిష్టానం నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, శక్తి వంచన లేకుండా రైతు సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా బెల్లం మురళి అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు రావు, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి మీగడ గోపి, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం ఎఫెక్ట్

**▶▶| దిగొచ్చిన చికెన్ ధరల**

**టి మీడియా, ఆగస్ట్ 23, విజయవాడ :** మాంసాహార ప్రియులకు ముక్క లేనిదే ముద్ద దిగదు. కనీసం వారంలో రెండు రోజులైనా చికెన్?, మటన్? ఉండాల్సిందే! ఇక సండే వచ్చిందంటే ఇంట్లో తప్పనిసరిగా నాన్?వెజ్?? ఉండాల్సిందే. అయితే మటన్ ధర ఎక్కువగా ఉండడంతో మెజార్టీ ప్రజలు చికెన్? వైపు మొగ్గు చూపుతున్నారు. మొన్నటి వరకు ఆషాఢమాసంలో కేజీ చికెన్ ధర రూ.300 వరకు పెరిగింది. కానీ శ్రావణమాసం మొదలు కావడంతో పరిస్థితి మారిపోయింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిన్న మొన్నటి వరకు భారీగా ఉన్న కోడిమాంసం ధరలు అదేస్థాయిలో కిందకు దిగివచ్చాయి.శ్రావణమాసంలో చాలా మంది మహిళలు ఇంట్లో వరలక్ష్మీ వ్రతాలు చేస్తుంటారు. ఈ మాసం మొత్తం ప్రతిరోజు ఏదోక ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతుంటాయి. దీంతో నాన్?వెజ్?కు దూరంగా ఉంటారు. అంతేకాక ఎక్కువ మంది ఉపవాస దీక్షలు పాటిస్తుంటారు. దీంతో చికెన్ ఉత్పత్తికి తగ్గట్లుగా విపణిలో డిమాండ్ లేకపోవడంతో ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. సరఫరాకు విక్రయాలకు కాస్త తేడా ఉండటంతో ధరలు దిగివచ్చినట్లు విపణి వర్గాలు తెలియజేస్తున్నాయి.

# హైదరాబాద్ వ్యాప్తంగా మోస్తరు జల్లులు

**▶▶| తెలంగాణలో నాలుగు రోజులపాటు వర్షాలు**



**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ మరోసారి వర్షాలు జోరందుకుంటున్నాయి. ప్రధానంగా హైదరాబాద్‌లో ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, రాంనగర్, విద్యానగర్, అడిక్‌మెట్, కవాడిగూడ, దోమలగూడ, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, నల్లకుంట, తిలక్‌నగర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, మహేశ్వరం, తుక్కుగూడ, శంషాబాద్, బాలాపూర్, కందుకూరు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, యూసుఫ్?గూడా, సనత్?నగర్, పంజాగుట్ట, ఫిలింనగర్, బోరబండ, ఎర్రగడ్డ, ఎస్సార్?నగర్, కృష్ణానగర్, మధురానగర్ పరిసరాల ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుసింది.

ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలు తెలంగాణలో వానలు క్రమంగా మళ్లీ ఊపందుకుంటున్నాయి. ఇవాల్టి నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్? జారీ చేసింది. ఇక రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలతో పాటు ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

బంగాళఖాతంలో అల్పపీడనం : రేపు కూడా ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి వరకు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇవాళ ఉదయం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలపై అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని, ఇది నైరుతి దిశగా పయనిస్తోందని ఐఎమ్?డీ వివరించింది.

వర్షాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు. బహిరంగ ప్రదేశాలలో–––ముఖ్యంగా చెట్ల కింద–––నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పిడుగులు పడినప్పుడు ప్రజలు కాంక్రీట్ భవనాలలో లేదా సురక్షిత ప్రదేశాలలో ఆశ్రయం పొందాలని సూచించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ జిల్లా అధికారులకు సూచనలు చేసింది.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి హైదరాబాద్?లో భారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాతావరణ కేంద్రం పురపాలక, విపత్తు నిర్వహణ విభాగాలను హెచ్చరించింది. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించింది. వాగులు, వంకలు, చెరువులు, కల్వర్టుల్లో నీటిమట్టాలు పెరిగొచ్చని ఉన్నందున అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# వైభవంగా బోనాల పండుగ



**టీ మీడియా ,ఆగస్టు 23 ,కూసుమంచి:** పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలం, గురువాయి గూడెం గ్రామంలో ఆదివారం శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది.గ్రామంలోని మహిళలు, పిల్లలు ఉదయం నుంచే ఉపవాస దీక్ష చేపట్టి, అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ మహోత్సవములో పాల్గొన్నారు. మహిళలు సాంప్రదాయ ప్రకారం బోనాలను నెత్తిపై ఎత్తుకొని డప్పు వాయిద్య, బ్యాండ్ మేళాల మధ్య, డీజే పాటలకు యువత కేరింతలతో డ్యాన్సులు చేస్తూ, పల్లె సంస్కృతి ప్రతిబింబించే విధంగా, ఉత్సాహభరితతో, ఊరేగింపుగా అమ్మవారి ఆలయముకు చేరుకున్నారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించారు. తమ కోరికలు నెరవేరాల, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు కలిగి కుటుంబాలు చల్లగా ఉండాలని, గ్రామంలో పాడి పశువులు సమృద్ధి చెందాలని, సస్యశ్యామలంగా వ్యవసాయం అభివృద్ధి తో విరజిల్లాలని శ్రీ ముత్యాలమ్మ తల్లిని కోరుకుంటూ గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించారు. అనంతరం కోళ్లను ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి బలిగా ఇచ్చారు.దీంతో గురవాయి గూడెం గ్రామంలో నిండుగా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవములో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, గురువాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు సత్యం, పార్టీ నాయకులు సారబుడ్ల వెంకటరెడ్డి, మహిళలు, గ్రామ పెద్దలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రియురాలికి ప్రాంక్ మెసేజ్

**▶▶| ఫ్లాట్‌లో రూ.30 లక్షల హవాలా డబ్బు**



**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్ బ్యూరో :** ముగ్గురు స్నేహితులు కలిసి సరదాగా పార్టీ చేసుకుంటున్నారు. అందులోని ఓ యువకుడు తన ప్రియురాలికి పంపిన మెసేజ్?తో వారి వద్ద ఉన్న హవాలా డబ్బు పోలీసుల తనిఖీల్లో వెలుగుచూసిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్? స్టేషన్? పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్?లోని చంద్రగిరి పరిసర గ్రామాలకు చెందిన దేశినేని సుమంత్, కనుమూరి గౌతమ్, మాకాటి మనోజ్ కొంత కాలంగా కేపీహెచ్‌బీ ఇండిస్ వన్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలో షేరింగ్‌లో ఫ్లాట్ తీసుకుని ఉంటున్నారు.కిడ్నాప్? చేశారని ప్రియురాలికి మెసేజ్ : ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు పార్టీ చేసుకుంటుండగా సుమంత్ అనే యువకుడు మద్యం మత్తులో తనని కిడ్నాప్ చేశారని ప్రియురాలిని ఆటపట్టించడానికి ప్రాంక్ మెసేజ్? పంపాడు. వెంటనే స్పందించిన ప్రియురాలు 112 డయల్(పోలీస్) చేసింది. వెంటనే ఎస్సై రాజు, పెట్రోలింగ్ వాహనంలో తన సిబ్బందితో వన్‌సిటీలోని ఆ ఫ్లాట్‌కు వెళ్లారు. సూట్?కేసులో రూ.30 లక్షల నగదు : విచారణలో భాగంగా పోలీసులు సుమంత్? ఫ్లాట్? మొత్తాన్ని తనిఖీ చేశారు. గదిలో ఉన్న సూట్‌కేసు తెరచి చూశారు. అందులో రూ.30 లక్షలు నగదు ఉన్నట్లు గుర్తించారు. ఇంత డబ్బు ఎక్కడిది? అని పోలీసులు అడగ్గా యువకుల నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారి ఫోన్లు చెక్? చేయడంతో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. వెంటనే ఆ యువకులను, డబ్బును స్వాధీనం చేసుకుని పోలీస్? స్టేషన్?కు తరలించారు. గౌతమ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, మనోజ్ అసిస్టెంట్ ఫిల్మ్ డైరెక్టర్, సుమన్ క్రికెట్ బెట్టింగ్ చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్? చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సోషల్? మీడియా రకరకాల జోక్స్ వేస్తున్నారు. అందులో మత్తులో ఉన్నప్పుడు ఫోన్?లు స్విచ్ఛాఫ్ చేయాలని మరికొంత మంది తమ అభిప్రాయాలు చెబుతున్నారు. మరికొంత మంది ఏమో దురదృష్టం అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శ్రీకారం



**టీ మీడియా, ఆగష్టు 23 ,ఆళ్లపల్లి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆదివారం స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత ఆధ్వర్యంలో ఈ భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగింది.?ఈ సందర్భంగా సర్పంచ్ వాసం సుస్మిత ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ--- గ్రామంలోని మహిళలు ఏళ్ల తరబడి సరైన వసతులు లేక బతుకమ్మ పండుగ సమయంలో పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ప్రత్యేక శ్రద్ధతో ఈ నూతన ఘాట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చాం. మహిళలు ఆనందంగా, సంప్రదాయబద్ధంగా పండుగ నిర్వహించుకోవడానికి ఈ ఘాట్ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మహిళలందరూ సురక్షితంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవడానికి ఈ ఘాట్ ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే పండుగ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.గ్రామంలో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి పూనుకోవడం పట్ల స్థానిక మహిళలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ గ్రామ పెద్దలు గౌరిశెట్టి నాగభూషణం గౌరిశెట్టి శ్రీనివాసరావు భారతి ఎండి అతహార్ సిరినోముల వజ్రం తెలగాని శ్రీను బూరుగడ్డ రాములు అబ్బు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నెరవేరిన మంత్రి పొంగులేటి హామీ



**⏭ ఎమ్మెల్యే -రోడ్డు నిర్మాణానికి నిధుల విడుదల**

**టీ మీడియా, ఆగష్టు 23 ,ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు రూ. 98.80 కోట్ల అంచనా వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఇందు కుమార్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆళ్లపల్లి నుండి కిన్నెరసాని వంతెన వరకు: రూ. 30.21 కోట్లు
?కిన్నెరసాని బ్రిడ్జి నుండి అనిశెట్టిపల్లి వరకు: రూ. 68.67 కోట్లు
?మొత్తం నిధుల మంజూరు: రూ. 98.80 కోట్లుగతంలో మండలంలో పర్యటించిన సమయంలో మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకున్నారని శ్రీకాంత్ తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధితో పాటు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 35 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం, రూ. 38 లక్షల అంచనాతో ఐసిడిఎస్ భవన పనులు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుష్మిత, అనంతోగు సర్పంచ్ వెంకటేశ్వర్లు, రామంజిగూడెం సర్పంచ్ చంద్రశేఖర్, మర్కోడు ఉప సర్పంచ్ మగలబోయిన సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరభద్ర చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు శ్రీకాంత్, సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్, తులం ముత్తిలింగం, భరత్, వల్లాల నాగేశ్వరరావు, ప్రశాంత్, రెడ్డి మల్ల రాజు, సాయి, మహిళా నాయకులు పానుగంటి మంగ, పర్వీన్, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట సాయి నగర్‌లో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**టీ మీడియా,ఆగస్ట్23,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోనీ వెంకట సాయి నగర్‌లో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ముత్యాలమ్మ బోనాల ఉత్సవాన్ని కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. గ్రామదేవత బొడ్రాయి, ముత్యాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, బొల్లు హనుమంతరావు,రవి,భాగం సత్యనారాయణ, సమ్మయ్య పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన ఏడుపాయల



**టీ మీడియా ,ఆగష్టు 23,పాపన్నపేట:**
మెదక్ జిల్లా పాపన్నపేటలోని ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం ఆదివారం వేలాది భక్తు లతో జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా పాయల్లో స్నానాలు చేసి, అమ్మవారిని దర్శిం చుకున్నారు. అర్చకులు శంకరశర్మ, పార్థివ శర్మ దుర్గమ్మకు పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఒడిబియ్యం పోసి, బోనాలు తీసి భక్తులు మొక్కులు చెల్లించుకు న్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నర్సింలు, బత్తిని రాజు, బ్రహ్మచారి, యాదగిరి నరేష్ తదితరులు ఏర్పాట్లు చేశారు. పోలీ సులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

# డాక్టర్ రారు ఆదివారం వైద్యం ఉండదు..



**⏭ ఆళ్లపల్లి వైద్యాధికారి తీరు**

**టీ మీడియా ,ఆగష్టు 23,ఆళ్లపల్లి :**
ఆదివారం సెలవు పేరుతో వైద్యుడు అందుబాటులో లేకపోవడంపై ఆళ్లపల్లి గ్రామస్థులు మరియు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్యం అందడమే గగనమైపోతోంది. ఆదివారం సెలవు పేరుతో వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆళ్లపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు తీవ్ర అనాథలుగా మారుతున్నారు. మండలంలో ఉన్న ఒక్కగానొక్క ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వైద్యులు, సిబ్బంది కొరతతో చుట్టుముడుతున్న తిప్పలు ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది లేకపోవడం వల్ల నిత్యం రోగులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. సాధారణ రోజుల్లోనే సేవలు అరకొరగా ఉంటే, ఆదివారం వస్తే అసలు వైద్యుడే కరువవుతున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్స కూడా అందకపోవడంతో రోగులు 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న మణుగూరు లేదా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తోంది.ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. ఇలాంటి క్లిష్ట సమయంలో ఆదివారం రోజున ఆసుపత్రి తలుపులు మూసివేయడం లేదా వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

24 గంటలూ వైద్యం

గిరిజన, ఏజెన్సీ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఆదివారంతో సహా వారం పొడవునా 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఆళ్లపల్లి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలో అన్ని అబద్ధాలే

**⏭ కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి**





**టీ మీడియా ,ఆగష్టు 23, వనపర్తి:**
కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుల అసంతృప్తి పర్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి టికెట్ కొనుక్కున్నాడంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేయగా.. సోనియా గాంధీ నాకు టికెట్ ఇచ్చి, డబ్బులు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకుని గెలిపించాలని రేవంత్ రెడ్డికి చెప్పింది. కానీ డబ్బులకు ఆశపడి మేఘారెడ్డి వద్ద డబ్బులు తీసుకుని రేవంత్ రెడ్డి అతనికే టికెట్ ఇచ్చాడంటూ చేసిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.అయితే ఈ పంచాయతీపై ఢిల్లీకి.. అటు నుంచి గాంధీభవన్‌కు చేరగా చిన్నారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్‌మోహన్‌కు వివరణ కూడా ఇచ్చారు. తాజాగా వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలో అన్ని అబద్ధాలే ఉన్నాయని మేఘారెడ్డి అన్నారు. చిన్నారెడ్డి ఇచ్చిన వివరణకు నేను సంతృప్తి చెందలేదు. చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందే. క్రమశిక్షణ కమిటీ మళ్లీ పిలిస్తే నా వాదన వినిపిస్తానన్నారు.

# అటు బోనాలు-ఇటు తీజ్ వేడుకలు

**⏭ ఆటపాటతో పల్లెల్లో సందడి**



**టి మీడియా, ఆగస్ట్ 23, ఖమ్మం రూరల్ :**
శ్రావణమాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పల్లెలు ఒక్కసారిగా సందడిగా మారాయి. అనేక గ్రామాలలో లంబాడ గిరిజనులు ఉండటంతో ఇటు ముత్యాలమ్మ పండుగ వేడుకలు, అదే సమయంలో తీజ్ వేడుకలు జరగడంతో సాయంత్రం వేళ పల్లె వాతావరణం కలర్ ఫుల్ గా కనిపించింది.ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా సెంటర్‌లో జరిగిన తేజ్ వేడుకలకు వైరా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి చంద్రావతి హాజరయ్యారు. గిరిజన మహిళలతో కలిసి గిరిజన సాంప్రదాయ ప్రకారం గిరిజనుల ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లోనే ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించే సమయం కావడంతో రెండు పండగల డప్పు వాయిద్యాలు, డీజే పాటలు ఆడపడుచుల నృత్యాలతో పల్లెల్లో జానపద సందడి నెలకొంది.ఇంట్లో ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను తీసుకువచ్చిన మహిళలు అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం తేటపోతులు కోళ్లు అమ్మవారికి బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పి అనిత, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డితోపాటు ఆ అవార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణ ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి)
కార్యచరణ ప్రణాళిక లేదని పేర్కొన్నారు.
రష్యా భూభాగంలో తమ దాడులకు స్టార్‌లింక్ సేవలను ఉపయోగించేందుకు స్పేస్ ఎక్స్ అంగీకరించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తనకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని జెలెన్స్కీ వెల్లడించారు. ఎలాన్ మస్క్ ఆ వార్తల్ని ఖండించగా, ట్రంప్ ముందు తాను నిందలు పడాల్సి వచ్చిందని తెలిపారు. పదవి నుంచి తొలగించిన తర్వాత ఫెదోరోవ్ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేయడం, సైనిక నాయకత్వంపై విమర్శలు చేయడంపైనా జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించే సైన్యానికి గౌరవం ఇవ్వాలని అన్నారు. ఇంకా ఫెదోరోవ్ ప్రభుత్వంలోనే కొనసాగేందుకు తాను నాలుగు వేర్వేరు ప్రతిపాదనలు చేసినప్పటికీ, ఆయన వాటిని తిరస్కరించారని చెప్పారు.
మరోవైపు రష్యా నుంచి బాలిస్టిక్ క్షిపణి దాడులు రోజురోజుకూ తీవ్రమవుతుండగా, వీటిని ఎదుర్కొనేందుకు మిత్ర దేశాల నుంచి తమకు అందే 'ప్యాట్రియాట్' ఎయిర్ డిఫెన్స్ క్షిపణుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని జెలెన్స్కీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 2023లో ఉక్రెయిన్‌కు 675 ప్యాట్రియాట్ క్షిపణులు అందగా, 2025లో ఆ సంఖ్య 364 కు తగ్గిందన్నారు. 2026 నాటికి కేవలం 264 క్షిపణులు మాత్రమే అందే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే శీతాకాలం తమకు కనీసం మరో 300 క్షిపణులు అవసరమని, వీటిని అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

# ఆడితే చిరిగిపోతాయి, ఉతికితే వెలిసిపోతాయి

● విద్యార్థులకు నాసిరకం ద యూనిఫారాలా?

● మాజీ మంత్రి హరీశ్ రావు



**టి మీడియా, ఆగస్ట్ 23, హైదరాబాద్ బ్యూరో :**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కొన్ని చోట్ల యూనిఫారాలు అందలేదని, అందిన చోట కొలతలు సరిగ్గా లేవన్నారు. కుట్లు ఊడిపోతున్నాయని, ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయని ఎద్దేవా చేశారు. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని ఆరోపించారు.

కమీషన్ల కోసమే

రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ, తెలంగాణ చేనేత కార్మికులపై లేదని మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, కమీషన్ల కోసం బడా కార్పొరేట్? సంస్థల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారు.

చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా, స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు టెండర్లు ఇచ్చారని విమర్శించారు. మఫత్‌లాల్ ముద్దు(కాంట్రాక్ట్ సంస్థ) చేనేత వద్దు అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? అని ప్రశ్నించారు. ఒకవైపు చేనేత కార్మికుల ఉపాధికి గండికొట్టి, మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందించారని విమర్శించారు. దీంతో విద్యార్థులకు కష్టం, చేనేత కార్మికులకు ఉపాధి నష్టమని, నాసిరకం యూనిఫారాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

రెండు జతల యూనిఫారాలు

తెలంగాణలోని 28వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాశాఖ గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, సంక్షేమ గురుకులాల్లో సుమారు దాదాపుగా 27 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఏడాదికి రెండు జతల చొప్పున యూనిఫారాలను ప్రభుత్వం అందించాలి. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. బ్రాండెడ్ దుస్తులు (యూనిఫారాలు) అందించేందుకు రూ.678 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపింది. ప్రతీ విద్యార్థికి ఏడాదికి రెండు జతల యూనిఫారాలు, బెడ్‌షీట్లు, దుప్పట్లు, ఇవ్వాలంటే 2.97 కోట్ల మీటర్ల క్లాత్? అవసరం. గతంలో ఈ వస్త్రాన్ని స్థానిక చేనేత కార్మికుల సహకార సంఘం నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేసేది. కానీ ఈసారి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించింది.

చర్యలు తీసుకుంటారా?

సహకార సంఘానికి మాత్రం 30 శాతం కొనుగోలుకు మాత్రమే ఆర్డర్లను కేటాయించింది. దీనికి తోడు అడ్వాన్స్ చెల్లింపులోనూ జాప్యం జరిగినట్టు సదరు కాంట్రాక్టు సంస్థలు చెబుతున్నాయి. సహకార సంఘాలకు ముందస్తుగా డబ్బులు చెల్లించకపోయినా నాణ్యమైన యూనిఫారాలు ఇచ్చేవి. కానీ కార్పొరట్టట్ సంస్థలు సరాఫరా చేసిన యూనిఫారాలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మరి ఇప్పుడైన ప్రభుత్వ చేనేత సంఘాలతో యూనిఫారాలు తయారు చేయించి, సదరు కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకుంటుందా అనే దానిపై వేచి చూడాల్సిందే. ఈ యూనిఫారాల విషయంలో ప్రతిపక్ష బీఆర్?ఎస్? పార్టీ గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసింది. మంత్రులకు సవాళ్లు విసిరింది. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్?పార్క్? వద్ద ఆరోజు హైడ్రామా నడిచిన సంగతి తెలిసిందే.

# జిమ్నాస్టిక్స్‌లో జగన్నాథపురం చిన్నారి మనుశ్రీ ప్రతిభ



**టీమీడియా, చింతకాని**
చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన గంటెల ఈశ్వరరావు –గంగ దంపతుల కుమార్తె మనుశ్రీ జిమ్నాస్టిక్స్‌లో సత్తా చాటింది. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో పాల్గొన్న మనుశ్రీ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి (సెకండ్ ప్రైజ్) సాధించి విజేతగా నిలిచింది. చిన్న వయసులోనే జిమ్నాస్టిక్స్‌పై ఆసక్తి పెంచుకున్న మనుశ్రీ, క్రమం తప్పకుండా సాధన చేస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంటోంది. జిల్లా స్థాయి పోటీల్లో ఇతర క్రీడాకారులతో పోటీపడి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రెండో బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది. మనుశ్రీ సాధించిన ఈ విజయంతో జగన్నాథపురం గ్రామంలో తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే జిల్లా స్థాయిలో బహుమతి సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొన్నారు. మనుశ్రీ భవిష్యత్తులో మరింత కష్టపడి సాధన చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు, బహుమతులు సాధించాలని జిమ్నాస్టిక్ కోచ్ భవ్య ఆకాంక్షించారు.

# చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



**టి మీడియా, ఆగస్ట్ 23,టేకులపల్లి:**
టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గడ్డి చెరువును ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పరిశీలించారు. చెరువులో నీరు లేకపోవడంతో గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి జీఎం ఈసం కృష్ణయ్యతో కలిసి బైక్‌పై నేరుగా గడ్డి చెరువు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఓపెన్‌కాస్ట్ (కెఓసీ)లో అందుబాటులో ఉన్న నీటిని గడ్డి చెరువులోకి మళ్లించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.చెరువులోకి నీరు చేరితే రైతులకు సాగునీటి ఇబ్బందులు కొంతవరకు తొలగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, లచ్చగూడెం సర్పంచ్ ఎదలపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హల్దీ వేడుకకు వెళ్తూ, అనంతలోకాలకు



● అదుపు తప్పిన కారు

● భార్య భర్తలు మృతి

**టి మీడియా, ఆగస్ట్ 23,చందుర్తి:**
మండలంలోని లింగంపేట గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రంగి మండల కేంద్రానికి మహమ్మద్ సాదుల్లా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు తమ స్వంత కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వస్తుండగా లింగంపేట శివారులో సాదుల్లా నడుపుతున్న బ్రేజ్జా కారు మూల మలుపు వద్ద అతి వేగంతో అదుపుతప్పి ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సాదుల్లా మరియు అతని భార్య హాసీనా అక్కడికక్కడే దుర్మరణం చెందారు.కారు ప్రమాదంలో ఒక చిన్నారి రింషా (16) తో సహా మరో ఇద్దరు హాసీనా (50), సమీరా (35) లు తీవ్రంగా గాయపడగా, వారిని వెంటనే స్థానికుల సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగ, వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వేడుకకు వెళ్తుండగా చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో రుద్రంగి, చందుర్తి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దమ్మపేటలో నేను సైతం చేయూత



● ఏకలవ్య స్కూల్‌లో ఎమ్మెల్యే జారే రివ్యూ

**టి మీడియా, ఆగస్ట్ 23, దమ్మపేట:**
మండల పరిధిలోని ఈఎం ఆర్ ఎస్ (ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్) గండుగులపల్లి పాఠశాలలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎంఎల్ ఏ – మన బడి అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం (రివ్యూ మీటింగ్) నిర్వహించారు. విద్యార్థుల చదువు నైపుణ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలియజేస్తూ, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా అంశాలపై సమగ్రంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు టిఫిన్, భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆరా తీస్తూ విద్యాబుద్ధులు నేర్పించి మార్గదర్శనం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈద్దప్ప ,మాజీ సర్పంచ మడకం రాజేష్, మాజీ సర్పంచ్ కారం సుధీర్, తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు

● టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

**టి మీడియా, ఆగస్ట్ 23, నిజామాబాద్: :**
తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పార్టీ నేతలకు పలు సూచనలు చేశారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని అంతర్గతంగా చర్చించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు వివిధ కమిటీలు ఉన్నాయని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లవచ్చని తెలిపారు. అయితే పార్టీ నిర్ణయాలు, నియమాలకు విరుద్ధంగా బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన తర్వాత కొండా సురేఖపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్రమశిక్షణా కమిటీ పరిశీలన, సిఫారసుల అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రైతులను నష్టపరచొద్దు

● రామచంద్రపురం ఆయకట్టు రైతులు

**టి మీడియా, ఆగస్ట్ 23,అశ్వాపురం :**
మారెళ్లపాడు నుంచి తుమ్మలచెరువుకు నీరు ఎప్పుడు చేరుతుందనే దానిపై స్పష్టత లేని పరిస్థితుల్లో, తుమ్మలచెరువులో ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి నీటిని తూముల ద్వారా విడుదల చేసి రైతులను నష్టపరచొద్దని రామచంద్రపురం ఆయకట్టు రైతులు అధికారులను కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే అవకాశం లేదని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలు వేసి ఇబ్బందులు పడొద్దని జిల్లా కలెక్టర్ సూచించిన విషయాన్ని రైతులు గుర్తుచేశారు.మారెళ్లపాడు నుంచి తుమ్మలచెరువుకు నీరు చేరే విషయంలో స్పష్టత లేని సమయంలో చెరువులోని నీటిని తూముల



ద్వారా విడుదల చేస్తే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మెరక పంటలకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందించాలని కోరారు. తుమ్మలచెరువు తూములు తీయకుండా నీటిని అందుబాటులో ఉంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మాసిరెడ్డి వెంకటరెడ్డి, బద్దం శంబిరెడ్డి, మొగిళ్ల వీరారెడ్డి, వెంగళ సోమిరెడ్డి, బొక్క రవి, తూము వెంకన్న, బద్దం ప్రభాకర్, బద్దం రాములు, బద్దం సత్తిరెడ్డి, బద్దం నారాయణ, యానాల నరసింహారెడ్డి, మద్ది కృష్ణారెడ్డి, వెంగళరావు సత్తిరెడ్డి, కొప్పుల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

● బంజారా సంప్రదాయ నృత్యాలతో సందడి

**టీ మీడియా,ఆగస్ట్23,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండాలో ఆదివారం తీజ్ వేడుకలను బంజారా సంప్రదాయాలు,ఆచారాల నడుమ ఘనంగా నిర్వహించారు.తీజ్ పండుగలో భాగంగా తొమ్మిది రోజులుగా యువతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చివరి రోజైన ఆదివారం తీజ్ నిమజ్జన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.బంజారా సంప్రదాయ నృత్యాలు,పాటలతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ బంజారా (లంబాడా) సమాజం అనాదిగా ప్రకృతిని ప్రేమిస్తూ,ప్రకృతితో



మమేకమై జీవిస్తున్న సమాజమని అన్నారు.తీజ్ పండుగ బంజారా సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్,బానోత్ రాందాస్ నాయక్, లకావత్ దామ్లా,భగవాన్ దాస్, హతీయ, బాబా,తోప్య, బానోత్ రాంచందర్,బానోత్ మంగీలాల్, లావుడ్యా ఈర్య, భూక్యా తారాచంద్, వీరన్న, గాంధీ, రాంబాబు, గోబ్రియ, బాబు తదితరులు పాల్గొన్నారు.